# Press Gallery

## ఎస్ఆర్ కెఆర్ ను ఎంపిక చేసిన కేంద్ర మానవ వనరుల శాఖ



**భీమవరం , ఆగస్టు 17 (అమృత గోదావరి ):** భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్ర  మానవ వనరుల శాఖ ఉన్నత విద్యా సంస్థలు గ్రామీణ ప్రగతి కి తోడ్పాటు అందించాలని ఏర్పాటుచేసిన ఉన్నత భారత్ అభియాన్ తమ కళాశాలకు మంజూరు చేసిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి విట్టల్ రంగరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు, వెట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి ఏ రామ క్రిష్ణం రాజులు మాట్లాడుతూ కేంద్ర మానవ వనరుల శాఖ రాష్ట్రంలో మూడు కళాశాలను ఎంపిక చేయగా అందులో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉండటం తమ కళాశాల కే గర్వకారణమని పేర్కొన్నారు . ఐదు గ్రామాల్లో సేంద్రియ సాగు మంచి నీటి వనరులు పెంపుదల అక్షరాస్యత శాతం పెంపుదల తదితర కార్యక్రమాలు యుబిఎ లో చేపట్టనున్నట్లు వెల్లడించారు.

6:35 am

# ప్లాస్టిక్ నిషేధంలో భాగస్వాములు కావాలి




పెదఅమిరం గ్రామంలో ర్యాలి నిర్వహిస్తున్న ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల వెట్ సెంటర్ నిపుణులు విద్యార్థులు.

**భీమవరం, సెప్టెంబర్ 21, (వశిష్ఠటుడే) :** ప్లాస్టిక్ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దెందుకు అంకురిత దీక్షతో పనిచేస్తున్న మన భారత ప్రధాన మంత్రి ఆశయాలకు ఆచరణ రూపం ఇచ్చెందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదంలో భాగస్వాములు కావాలని భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల నీరు పర్యావరణం పరిశోధానకేంద్రం ( వెట్ సెంటర్ ) హెడ్ డా. పి.ఎ.రామకృష్ణంరాజు కోరారు. భారత ప్రధాన మంత్రి పల్లెలు ప్రగతె లక్ష్యంగా చేపట్టిన ఉన్నత భారత్ అభియాన్ (యుబిఎ) కార్యక్రమంలో బాగంగా శనివారం పెదఅమిరం గ్రామంలో ప్లాస్టిక్ వద్దు నినాధంతో పెద్ద ర్యాలి నిర్వహించారు. అనంతరం పంచాయితీ కార్యలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన గ్రామస్థులను విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికె ప్రపంచంలో 74 దేశాలలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించారన్నారు. భారత దేశంలో కూడా పూర్తి స్థాయి నిషేదం అమలు జరిపేందుకు రానున్న అక్టోబర్ 2వ తేది నుండి దేశ వ్యాప్తంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టనున్నారన్నారు. అందులో బాగంగా గ్రామాలో చైతన్యం తీసుకొచ్చెందుకు తమ కళాశాల పర్యవేక్షణలో యుబిఎ కార్యక్రమంలో బాగంగా పెదఅమిరం, కాళ్ళ, జక్కరం, కాళ్ళకూరు, గొల్లలకోడేరు, చిన అమిరం గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ప్లాస్టిక్ ప్రమాదం చాలా తీవ్రంగా ఉందన్నారు. ఒక లీటరు నీటిలో 21మిల్లిగ్రాముల రేణువులు ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో సముద్రంలో మత్ససంపదకన్న ప్లాస్టిక్ భరువుగా ఉంటుందని వివరించారు. ప్రజలలో మార్పు వస్తె ప్లాస్టిక్ నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్.ఆర్,..కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల పర్యావరణ నిపుణులు, డా. సీతారామరెడ్డి, డా.గణేష్, డా.రఘు, డా.రాంబాబు,పెదఅమిరం పంచాయితీ ఇఒ. పి.కనకారావు, స్థానిక మహిళలు ,పెద్దలు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



మహిళలకు ప్లాస్టిక్ సంచులకు బదులు క్లాత్ సంచులు అందిస్తున్నపర్యావరణ నిపుణుడు డా. పి.ఎ.రామకృష్ణంరాజు, ఇంజనీరింగ్ విద్యార్థులు.

# జాతీయ విద్యా విధానంపై వర్క్‌షాప్




సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

కాళ్ళ జూలై 29: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ విద్యావిధానంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్ ఆర్.సుబ్బారావు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం ప్రయోజనాలను పాఠశాల విద్యార్థులకు వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులు, నీటి నిర్వహణపై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు కెఎం.గణేష్, సూరిబాబు, రాంబాబు, రఘురాం, పాఠశాల హెచ్ఎం నిర్మలదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 30/07/2022 EditionName : West Godavari PageNo : 8

# పల్లె ప్రగతిలో 'ఎస్ఆర్కేఆర్' పాత్ర




కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జగపతిరాజు

**భీమవరం, జులై 23 (వశిష్ఠటుడే) :** సాంకేతిక విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు అందించేందుకు భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల కృషి చేస్తోందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జగపతిరాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ 'ఉన్నత్ భారత్ అభియాన్ (యూబీఏ)' పథకం కింద కళాశాల గ్రామాలు పెద అమిరం, కాళ్ల, కాళ్ళకూరు, జక్కరం, కోపల్లెలను దత్తత తీసుకుంది. ఆయా గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధం, రక్షిత మంచినీటి నాణ్యత, పల్లె ప్రజల అభివృద్ధికి సూచనలు చేస్తోంది. వాటిలో భాగంగా శనివారం ఉదయం పెద అమిరం గ్రామంలో ప్రముఖ కంటి వైద్య సంస్థ మేక్స్‌విజన్ సహకారంతో కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. యూబీఏ కళాశాల ఇన్‌ఛార్జి డాక్టర్ పీఏ రామకృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దత్తత గ్రామాల ప్రగతికి తమ వంతు సలహాలు ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యూబీఏ కో ఆర్డినేటర్ డాక్టర్ కేఎస్ఎం గణేష్, గ్రామ సర్పంచ్ డి.సోమేశ్వరరావు, జవ్వాది కిషోర్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.భువనేశ్వరి, ప్రొఫెసర్ ఆర్. సుబ్బారావు, డాక్టర్ రఘు, డాక్టర్ రాంబాబు, డాక్టర్ సూరిబాబు, ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ రూపార్ఘూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల స్థాయి నుంచి నూతన విద్యా విధానంపై అవగాహన ఏర్పరచుకుంటే మంచి ఫలితాలు వస్తాయి!

**ఉండి, జిల్లా వాణి ప్రతినిధి:**




నూతన విద్యా విధానంపై ఉన్నత పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు అవగాహన ఏర్పరచుకుంటే మంచి ఫలితాలు వస్తాయని భీమవరం ఎస్ ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుబ్బారావు పేర్కొన్నారు. కోపల్లె జెడ్‌పి హైస్కూల్‌లో ఎస్ఆర్కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల యుబిఎ సెల్ ఆధ్వర్యంలో ఈ రోజు జాతీయ విద్యా విధానంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ R.సుబ్బారావు మాట్లాడుతూ మాతృభాషతోపాటు ఇంగ్లీషు లో కూడా చక్కని ప్రావీణ ప్రావీణ్యాన్ని సంపాదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎన్.ఈ.పి-2020పై ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ఆయన పలు సూచనలు చేశారు. జాతీయ నూతన విద్యా విధానం మరియు దాని ప్రయోజనాలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులపై డాక్టర్ కెఎం గణేష్, నీటి నిర్వహణపై డాక్టర్ జీఎన్‌వి కిషోర్ మాట్లాడారు. గ్రామ కోఆర్డినేటర్ డాక్టర్ టి. రాంబాబు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ మూర్తి, మాణిక్యాల రావు, రవికుమార్ వెట్ సెంటర్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు పెదఅమిరంకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాల వేడుకలు



స్టేట్‌టైమ్స్-భీమవరం, జూలై 29 : భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాలలో వాసవి క్లబ్, పెదఅమిరం గ్రామ పంచాయితీ, కళాశాల, ఉన్నత భారత్ అభియాన్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేది శనివారం పెదఅమిరంకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాల వేడుక నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. ఈసందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కళాశాలను సామాజిక భాధ్యతగా కొన్ని గ్రామాలను దత్తత తీసుకోవాలని ఆదేశించిందన్నారు. అందులో బాగంగా దత్తత గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుబిఎ కన్వీనర్ డాక్టర్ పి.ఎ రామకృష్ణంరాజు, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మెహర్ గణేష్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భీమవరం వాసవి క్లబ్ భాగస్వామ్యంతో జరుగుతున్నందున వాసవిక్లబ్ గవర్నర్ నాగసూరి మురళిమోహనరావు, వాసవిక్లబ్ అధ్యక్షులు నూలి ప్రసాద్ , కమిటీ ఛైర్మెన్ గూడూరి బాలమురళికృష్ణ తదితరులు పాల్గొంటున్నారు. ముఖ్య అతిధులుగా పెదఅమిరం గ్రామ సర్పంచ్ డి.సోమేశ్వరరావు, ఉపసర్పంచ్ జె కిషోర్ పంచాయితీ సిబ్బంది పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ వివరించారు.

# రైతులు సేంద్రియ సాగు అలవర్చుకోవాలి




రైతులకు విత్తనాల పంపిణీ

కాళ్ళ, జూలై 27: రైతులు సేంద్రియ సాగు పద్ధతులు ఆచరించి భూమిని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నీరు పర్యావరణం ప్రొఫెసర్ కేఎం.గణేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నత భారత్ అభియాన్ పథకంలో భాగంగా పెదఅమిరం రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతు సదస్సు నిర్వహించారు. సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో సాగు భూముల్లో అధికంగా రసాయనిక ఎరువుల వాడకంతో భూమి చౌడుబారిపోతుందన్నారు. రైతులు సేంద్రియ సాగుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అనంతరం రైతులకు కాయగూరల విత్తనాలు ఉచితంగా అందించారు. ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, కళాశాల ప్రొఫెసర్లు ఆర్ సుబ్బారావు, మెట్లపూడి సత్యనారాయణ, టి రాంబాబు, వీఏఏ కనకదుర్గ, రైతులు పాల్గొన్నారు.

# పల్లెలకు సాంకేతిక ప్రగతిని అందిస్తాం..



మాట్లాడుతున్న సాగి సత్యప్రతీక్ వర్మ

**కాళ్ల, ఆగస్టు 22 (వశిష్ఠటుడే) :** సాంకేతిక ప్రగతిని పల్లెలకు అందించేందుకు ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్ సాగి సత్య ప్రతీక్ వర్మ అన్నారు. కళాశాల ఉన్నత్ భారత్ అభియాన్ సెల్ ఆధ్వర్యాన సోమవారం పెదఅమిరం పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ డి.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వైద్యశిబిరం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జగపతిరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సాంకేతిక కళాశాలల్లో జరుగుతున్న ప్రగతిని పల్లెలకు అందించాలనే మహోన్నత ఆశయంతో ఉన్నత్ భారత్ అభియాన్ (యూబీఎ) విభాగాన్ని దేశ వ్యాప్తంగా పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా తమ కళాశాల దత్తత గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో యూబీఎ సెల్ కన్వీనర్ డాక్టర్ పీఎ రామకృష్ణంరాజు, విష్ణు డెంటల్ కాలేజ్ వైద్య శిబిరం కో ఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య, యూబీఎ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ జీఎం గణేష్, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ బీహెచ్ వీఎన్ లక్ష్మి, ప్రొఫెసర్ ఆర్.సుబ్బారావు, డాక్టర్ టి.రాంబాబు, ఉప సర్పంచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా విధానంపై వర్క్‌షాప్

కాళ్ల: జాతీయ విద్యా విధానంవల్ల ప్రయోజనాలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. కోపల్లె జెడ్పీ హైస్కూల్లో ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల యూబీఏ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ విద్యా విధానంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్ ఆర్.సుబ్బారావు ఎన్ఈపీ–2020పై ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి జాతీయ నూతన విద్యా విధానం, దాని ప్రయోజనాలను వివరించారు. పునరుత్పాదక ఇంధన వనరులపై డాక్టర్ కేఎం గణేష్, నీటి నిర్వహణపై డాక్టర్ జీవీపీ కిషోర్ విద్యార్థులకు వివరించారు. గ్రామ కో–ఆర్డినేటర్ డాక్టర్ టి.రాంబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, మాణిక్యాలరావు, రవికుమార్, డబ్ల్యూఈటీ సెంటర్‌సిబ్బంది పాల్గొన్నారు.



మట్లాడుతున్న ఎస్ఆర్‌కేఆర్ ప్రతినిధులు

# ప్రతి ఇంట జాతీయ జెండా రెప రెపలాడేలా చేయాలి : డాక్టర్ ఎసిఎస్‌వి ప్రసాద్



ఏలూరుటైమ్స్–కాళ్ళ, ఆగస్టు 11 : భారతదేశం 75 వసంతాల స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొంటున్న సందర్భంగా ప్రతి ఇంట జాతీయ జెండా రెపరెపలాడేలా చేయాలని భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఎసిఎస్‌వి ప్రసాద్ అన్నారు. కాళ్ళ మండలం పెదఅమిరం గ్రామంలో ఎంపిపి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమంలో బాగంగా కళాశాల ఉన్నత భారత అభియాన్ (యుబిఎ) ఆద్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా యుబిఎ కన్వీనర్ డాక్టర్ ఎం.గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రగతికి ప్రజలలలో చైతన్యం కోసం మార్గనిర్దేశకం అందించెందుకు ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోది యుబిఎ సెల్‌ను ఏర్పాటు చేయించారన్నారు. దేశం 75 వసంతాల వేడుకలు జరుపుకొంటున్న తరుణంలో ప్రతి ఒక్కరు దేశం కోసం పోరాడిన త్యాగమూర్తుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.ప్రసన్న భారతి మాట్లాడుతూ యుబిఎ సెల్ ద్వారా విద్యార్థులలో చైతన్యం కల్గించెందుకు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్.ఆర్.కె.ఆర్.ఇంజనీరింగ్ కళాశాల యుబిఎ సెల్ ప్రొఫెసర్ల బృందాన్ని అమె అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో డాక్టర్ కె.యం.గణేష్, డాక్టర్ ఆర్.సుభ్బారావు, డాక్టర్ పి.రఘురామ్, డాక్టర్ టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 28న మెగా వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 28వ తేదీ ఉదయం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య శిబిరం బ్రోచర్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ఆర్‌కే నిశాంత వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగపతిరాజు మాట్లాడుతూ విజయవాడకు చెందిన అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల ఉన్నత భారత్ అభియాన్ దత్తత గ్రామాలైన పెద్దఅమిరం , కోపల్లె, కాళ్లకూరు, కాళ్ల, జక్కరం గ్రామాలకు చెందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం



మెగా వైద్య శిబిరం బ్రోచర్ విడుదల చేస్తున్న నిశాంత్‌వర్మ

చేసుకోవాలని కోరారు. అక్కినేని ఉమెన్స్ హాస్పి టల్ సీఈవో పి.శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో మహిళలకు మందులు ఉచితంగా అం దజేస్తామన్నారు. కళాశాల గవర్నింగ్ బాడీ మెం బర్ సాగి సత్య ప్రతీక్ వర్మ, ఆర్ అండ్ డీ డీ డాక్టర్ పీపీ రామకృష్ణమరాజు. యూపీఏ కన్వీనర్ డాక్టర్ జి.మెహర్ గణేష్ పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌కెఆర్ కళాశాల ఆయుర్వేదిక్ వనంలో పిచ్చుక గూళ్ళు ఏర్పాటు వివరిస్తున్న ప్రిన్సిపాల్

స్టేట్‌టైమ్స్-భీమవరం, మార్చి 20 : మానవాళి మనుగడకు పక్షులు ఎంతగానో దోహదపడుతున్నాయని అంతరించిపోతున్న పక్షి జాతులను రక్షించేందుకు పర్యావరణ ప్రేమికులందరూ కృషి చేయాలని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ప్రాంగణంలోని అరుదైన ఆయుర్వేద వనములో పిచ్చుకల పరిరక్షణ కోసం పిచ్చుక గూళ్లను వాటికి




ఆహారాన్ని అందించేందుకు ఆహార ధాన్యాల గుత్తులను, మంచినీళ్లు వివిధ చెట్ల మధ్య ఏర్పాటు చేశారు. కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ పక్షులు వలన మానవ మనుగడకు అవసరమైన ఎన్నో ఆహార పదార్థాలను వాటి ద్వారా మనకు అందిస్తున్నాయని ,పక్షి జాతి లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదని ఆయన చెప్పారు. సెల్ సిగ్నల్ వ్యవస్థ ద్వారా పక్షులుకు హాని జరుగుతుందన్నది వాస్తవ రూపంలో ఎక్కడ నిరూపణ జరగలేదని ఆయన పేర్కొన్నారు. పక్షులు పెంచేందుకు అవసరమైన పరిస్థితులను కల్పించినట్లయితే ఆ జాతి మరింతవృద్ధి చెందుతుందని సాయం సమయాలలో పక్షులు కిలకిలా అంటూ కమ్మని సప్త స్వరాలు ఆలపిస్తుంటుంటే మనసుఎంతో మధురంగా,హృద్యంగా, ఆనందకరంగా, ఉల్లాసభరితంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిని విద్యార్థులు కూడా ఆయుర్వేదిక్ వనంలో పక్షులు రాక కోసం ఏర్పాటు చేసిన గుళ్లను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ డా.పిపి రామకృష్ణంరాజు, ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్ సుబ్బారావు ,దా.ఎం.గణేష్, డాక్టర్ టి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీరు-పొదుపుపై వర్క్ షాపు




నీరు-పొదుపు ఆవశ్యకతపై మాట్లాడుతున్న ప్రొఫెసర్ పావని

నల్లజర్ల: భవిష్యత్తు తరాల అవసరాల కోసం నీటి వినియోగంపై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ విభాగం ప్రొఫెసర్, ఉన్నత్ భారత్ అభియాన్ ప్రాంతీయ కోఆర్డినేటర్ డాక్టరు బి.పావని సూచించారు. ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నీరు-పొదుపు ఆవశ్యకతపై జరిగిన వర్క్‌షాపులో పావని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో 5 గ్రామాలను ఎంపిక చేసి నీటి ప్రాధాన్యతపై విద్యార్థులు అధ్యయనం చేసి రిపోర్టు సబ్‌మిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ రిపోర్టులో అంశాలను కేంద్రమానవ వనరులశాఖ పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ కె.అరవింద కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో భీమవరం ఎస్ఆర్‌కే కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టరు టి.రాంబాబు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆకుల త్రిమూర్తి ఈవిషయంపై మాట్లాడారు. ప్రకాశరావుపాలెం, ఆవపాడు, సింగరాజుపాలెం, తెలికిచెర్ల, పడమర చోడవరం గ్రామాలను కళాశాల విద్యార్థులు దత్తత తీసుకున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డాక్టరు ఏఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ భరత్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 09/03/2023, Edition: East Godavari (Nidadavolu), Page: 8
Source : https://epaper.sakshi.com/

# 15,000 students striving to develop 660 remote villages under UBA

They visit the villages adopted by their colleges, study infrastructure, public health, education, government services and identify problems and provide solutions, say Andhra University officials

V. Kamalakara Rao
VISAKHAPATNAM

As many as 15,000 students (aged above 18 years) from 132 colleges, including engineering, polytechnic, law and others, in 10 districts from Srikakulam to Eluru under the Visakhapatnam-based Andhra University Regional Coordinating Institute (AURCI) are striving to develop 660 adopted remote villages under Unant Bharat Abhiyan (UBA). UBA is a joint flagship programme of the Union Ministry of Education and the Human Resource Development.

Their duty is to visit the adopted villages of their colleges (five villages per college) and study the infrastructure, public health, education, government services and identify problems and provide solutions.

Students seek support from local government officials, including Collectors to volunteers of village secretariats.

AURCI Nodal Officer G. Nagaraja said, "A total of 7,683 colleges under AURCI from 10 districts are eligible for this programme. So far a total of 302 colleges have consulted, but 132 of them have been officially registered. This is an ongoing programme till the year 2047."




UBA volunteers interacting with a resident in a remote village, as part of the Unnat Bharat Abhiyan.

**Grant**

For each registered college, the government will provide ₹50,000 and this amount can be used by individuals including college staff and students for their works of the UBA.

AURCI Coordinator B. Pavani said, "A total of 12 colleges out of 132 colleges have received ₹50,000 and received additional grants too like ₹2 to ₹4 lakh each for taking the UBA to the next levels. Students also take the support of village volunteers in each village and their support is an asset to the UBA programme."

**Drinking water samples**

Speaking to *The Hindu*, V. Deekshitha, a civil engineering student of SRKR Engineering College from Bhimavaram, said, "We joined UBA as a summer internship. Samples of drinking water sources in five villages were tested and defects were identified and solutions were suggested to the local authorities. Now villagers feel happy. The response of the villagers gave us immense satisfaction."

Another student S. Renuka Devi said, "We are participating in voluntary work, that too in remote and underdeveloped villages, which will give good results to our career after completion of studies, and society as well."

AURCI Chief and AU Vice-Chancellor P.V.G.D. Prasad Reddy said, "A total of 40 institutions in the country, including two in Andhra Pradesh, (one of them Andhra University) have been selected for UBA.

The programme has been going well for the past one year. We welcome more students and colleges to be part of the programme for society and student development."

# విద్యార్థి ఉన్నతికి గణిత శాస్త్రం ఎంతో ముఖ్యం..




అక్షరవిజేత,భీమవరం:

ప్రతి విద్యార్థి ఏ రంగంలో ప్రగ తి సాధించాలన్న గణిత
శాస్త్రంలో నైపుణ్యం పెంపొం దించుకోవాలని ఎస్ ఆర్ కె ఆర్
ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి ఎస్ వి కిషోర్
అన్నారు. కళాశాల ఉన్నత భారత్ అభియా న్(యు బిఏ)
ఆధ్వర్యంలో కాళ్ళ మండలం కాళ్ళకూరు ఉన్నత పాఠశాలల్లో
గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతోత్స
వాల ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్కెఆర్ ఇంజినీరింగ్
కళాశాల,యుబిఎ సెల్, ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్ర
మంలో పాఠశాల హెచ్.ఎం. రామకృష్ణ, యుబిఏ కోఆర్డినే
టర్ డాక్టర్ కె.ఎం. గణేష్, గణితశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్
జి.ఎస్.వి. కిషోర్,యు.బి.ఎ విలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్
జి.సూరిబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస
రామానుజన్ జీవిత చరిత్ర దైనందిన జీవితంలో గణిత
ప్రాముఖ్యత గురించి వివరిం చారు. విద్యార్థులకు రామాను
జన్ పరీక్ష నిర్వహించి విజేత లకు బహుమతులు అంద
జేశారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలతోనే యు బి ఏ -ఏయూ కోఆర్డినేటర్ బి పావని!






భీమవరం నమస్తే పల్నాడు డిసెంబర్ 4: గ్రామాల అభివృద్ధికి సాంకేతిక సహాయం అందించాలనే లక్ష్యంతో భారత ప్రధాని నరేందర్ మోడీ దేశవ్యాప్తంగా ఉన్నత భారత్ అభియాన్ విభాగాలు ఏర్పాటు చేశారని ఆంధ్ర యూనివర్సిటీ ఉన్నత భారత్ అభియాన్ కోఆర్డినేటర్ బి పావని పేర్కొన్నారు. కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలో గురువారం ఉదయం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద అమిరం యు బి ఏ కోఆర్డినేటర్ డాక్టర్ కే యం గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏయూ కోఆర్డినేటర్ బి పావని మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలు దత్తత గ్రామాల్లో సాంకేతిక సహాయం అభివృద్ధి కార్యక్రమాల్లో సూచనలు వంటి కార్యక్రమాలు చేపట్టడంలో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఏయూలో మొదటి స్థానంలో నిలిచిందని ఆమె పేర్కొన్నారు ప్రతి కళాశాల దత్తత గ్రామాల్లో సేవలందిస్తే నరేంద్ర మోడీ ఆశయాలు ప్రతి పల్లెకు తీసుకెళ్లిన ఘనత నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రగతికి నిరంతరం కృషి చేయాలని అప్పుడే పల్లెల అభివృద్ధి చెందుతాయని ఆమె పేర్కొన్నారు యూబీఏ దత్తత గ్రామాలలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ గత ఏడాది దత్తత గ్రామాలైన కోపల్లె పెదమిరం జక్కరం కాళ్ళ కాళ్ళకూరు గ్రామాలలో తమ యూబీఏ విభాగం కళాశాల యాజమాన్యం సహకారంతో చాలా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందువల్లే ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 1150 విభాగాలు ఉండగా తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని అందుకు యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహమే కారణంగా ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద అమిరం గ్రామ సర్పంచ్ డి సోమేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని యూబీఏ దత్తత తీసుకొని సాంకేతిక సహకారం సూచనలు అందించటం తమ గ్రామ ప్రగతికి ఎంతగానో దోదపడుతుందని పేర్కొన్నారు .కార్యక్రమం సందర్భంగా పేద అమీరం మండల పరిషత్ ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి ప్రసన్న భారతికి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత కొరకు శానిటైజర్స్ మాస్కులు అందించారు. కార్యక్రమంలో ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్, ఆర్ అండ్ డిన్ డాక్టర్ పి ఏ రామకృష్ణమరాజు, ఉన్నత భారత అభియాన్ ఉత్తమ కోఆర్డినేటర్ అవార్డు గ్రహీత డాక్టర్ టీ రాంబాబు, డాక్టర్ పి భువనేశ్వరి ,డాక్టర్ పి రఘురాం, డాక్టర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**కాళ్ల, న్యూస్‌టుడే :** పల్లెల అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్ర యూనివర్సిటీ ఉన్నత భారత్ అభియాన్ (యూబీఏ) కో-ఆర్డినేటర్ బి. పావని అన్నారు. గురువారం పెదఅమిరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత భద్రతపై నిర్వహించిన అవగాహన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెదఅమిరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశారు. పెదఅమిరం యూబీఏ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.ఎం.గణేష్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, గ్రామ సర్పంచి డి.సోమేశ్వరరావు, పీఏ రామకృష్ణంరాజు, టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పావని

# సేవల్లో ఎస్ఆర్‌కెఆర్‌కు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - కాళ్ల

ఇంజినీరింగ్ కళాశాలలు దత్తత గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఏయూలో మొదటి స్థానంలో నిలిచిందని ఏయూ కోఆర్డినేటర్ బి.పావని తెలిపారు. పెదఅమిరంలో ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. యుబిఎ కోఆర్డినేటర్ డాక్టర్ కెఎం.గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ప్రతి కళాశాలా దత్తత గ్రామాల్లో సేవలందిస్తే నరేంద్ర మోడీ ఆశయాలు ప్రతి పల్లెకూ తీసుకెళ్లిన ఘనత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రగతికి నిరంతరం కృషి చేయాలన్నారు. అప్పుడే పల్లెలు అభివృద్ధి చెందుతాయన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతి రాజు మాట్లాడుతూ గతేడాది దత్తత గ్రామాలైన కోపల్లె, పెదమిరం, జక్కరం, కాళ్ల, కాళ్లకూరు గ్రామాల్లో తమ యుబిఎ విభాగం కళాశాల యాజమాన్యం సహకారంతో చాలా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందువల్లే ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 1150 విభాగాలు ఉండగా తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని, అందుకు యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహమే కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. పెదఅమిరం సర్పంచి డొక్కు సోమేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని యుబిఎ దత్తత తీసుకొని సాంకేతిక సహకారం, సూచనలు అందించడం తమ గ్రామ ప్రగతికి ఎంతగానో దోహద పడుతోందన్నారు. పెదఅమిరం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రసన్న భారతికి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు శానిటైజర్లు, మాస్కులు అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్, ఆర్అండ్ డిన్ పిఎ.రామకృష్ణమరాజు, ఉన్నత భారత అభియాన్ ఉత్తమ కోఆర్డినేటర్ అవార్డు గ్రహీత టి.రాంబాబు, పి.భువనేశ్వరి, పి.రఘురాం, సూరిబాబు పాల్గొన్నారు.



పాఠశాలకు శానిటైజర్లు, మాస్కులు అందిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ కోఆర్డినేటర్ పావని



# భూ రక్షణకు మొక్కలు నాటాలి

కాళ్ళ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించి భూమిని కాపాడేందుకు చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉన్నత భారత్ అభియాన్ కాళ్ళకూరు కో-ఆర్డినేటర్ జి.సూరిబాబు పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో కాళ్ళకూరు యూపీ స్కూల్ ఆవరణలో సోమవారం విద్యార్థులకు ధరిత్రి దినోత్సవంపై వివరించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలన్నారు.

**ఆంధ్రజ్యోతి**

# యోగ సాధన విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందిస్తుంది



భీమవరం,జూన్ 18(గోదావరి తరంగిణి): యోగ సాధన విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్( యు బి ఏ) విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ టి రాంబాబు పేర్కొన్నారు. పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అనుబంధంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ సెల్ , పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇన్నర్ ఇంజనీరింగ్( పి ఏ ఐ ఈ) సంయుక్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యూబీఏ దత్తత గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది . కోపల్లె ఉన్నత పాఠశాలల్లో యోగా తరగతులలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జక్కరం , ప్రాథమిక పాఠశాల, కాళ్లకూరు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించాయి. కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నిర్మలాదేవి , కాళ్లకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గురుమూర్తి, జక్కరం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు లు మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా సాధన యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. యోగా శిక్షకులు రమేష్ రాజు , వంశీ కృష్ణ, విద్యార్థులకు యోగాపై ప్రాక్టీస్ సెషన్‌లను నిర్వహించారు. యూబీఏ గ్రామ సమన్వయకర్తలు డాక్టర్ కె.ఎం. గణేష్, డాక్టర్ జి. సూరిబాబు, జె. జీవన్ కుమార్, డాక్టర్ ఆర్. సుబ్బారావు, డాక్టర్ ఎన్.వీర్రాజు పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం



స్టేట్‌టైమ్స్-భీమవరం, జూన్ 20 : యోగ సాధనతో విద్యార్థులలో క్రమశిక్షణ, మంచి ఆలోచనలు పెరుగుతాయని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ఉన్నత భారత అభియాన్(యుబిఏ), పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇన్నర్ ఇంజనీరింగ్(పిఏఐఈ) ఆధ్వర్యంలో పెద అమీరం గ్రామంలోని మోడల్ ప్రైమరీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ సాధన, మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవటం అంశాలపై శుక్రవారం ఉదయం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి ప్రసన్న భారతి ఎస్ఆర్‌కేయు బి ఏ కోఆర్డినేటర్ డాక్టర్ మెహర్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో యోగ సాధన పట్ల మంచి ఆసక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌కేఆర్ యుబిఏ కోఆర్డినేటర్ డాక్టర్ టీ రాంబాబు, యోగ ట్రైనర్ పి రమేష్ రాజు, డాక్టర్ ఆర్ సుబ్బారావు, డాక్టర్ రఘురాం, డాక్టర్ జీవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 'Duckweed offers feed for poultry, aqua, cattle farms'

- One-day training programme was conducted at SRKR Engineering College
- The session focused on effective utilisation of protein derived from duckweed



SRKR Engineering College Secretary and Correspondent Sagi Ramakrishna Nishanth Varma speaking at a training session on Wednesday

HANS NEWS SERVICE
BHIMAVARAM

DUCKWEED, abundantly available in local water bodies, can serve as an excellent protein-rich feed for poultry, cattle and aquaculture units, said SRKR Engineering College Secretary and Correspondent Sagi Ramakrishna Nishanth Varma.

As part of the Science, Technology and Innovation Hub (STIH) initiative to promote self-employment among rural women through technology, a one-day training programme was conducted on Thursday at the college for youth from Jakkaram, Pedamiram and Kopalle villages. The session focused on effective utilisation of protein derived from duckweed. STI Hub coordinator Dr G Harish Kumar Varma presided over the programme.

Speaking on the occasion, Bhimavaram Rural Veterinary Doctor Pandari Babu stated that duckweed-based protein is a cost-effective alternative to expensive commercial supplements for livestock nutrition. He added that using duckweed feed lowers investment while increasing returns, with poultry farmers seeing faster growth in birds within a short duration.

College Director Dr M Jagapathi Raju and Principal Dr KV Muralikrishnamraju said that preparing fodder from duckweed is an ideal low-cost income-generating method for rural youth. They noted that DWCRA women groups can adopt this on a large scale to boost their earnings.

R&D Dean Dr T Vamshi Nagaraju and STI Hub Coordinator Dr Harish Kumar Varma explained that duckweed can be cultivated within 48 hours. The college has developed a machine to process it before supplying it to trainees. Permissions have already been obtained to cultivate duckweed in unused ponds in several panchayats, and youth were encouraged to make full use of the opportunity.

Training on water testing will be provided soon, they said, adding that the programme is supported by the Union Department of Science & Technology to create technology-based employment for rural youth.

Civil Engineering HoD Dr G Sree Bala, EEE HoD Dr BRK Varma, Vet Centre In-charge Dr T Rambabu, Dr Ganesh and others participated.

The Hans India

# జక్కరం పాఠశాలలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం





భీమవరం,నవంబర్ 20(గోదావరి తరంగిణి ): ప్రపంచ బాలల దినోత్సవం కాళ్ల మండలం జక్కరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్(యు బి ఏ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు మ్యూజికల్ చైర్స్ ,లెమన్ స్పూన్, పాటలు వంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జక్కరం యుబిఎ సెల్ కోఆర్డినేటర్ జే జీవన్ కుమార్ మాట్లాడుతూ బాలబాలికల్లో చైతన్యం, ఆటలు పాటలు ప్రాథమిక హక్కులు వంటి అంశాల్లో చక్కని సూచనలు సలహాలు ఇచ్చేందుకు వారిని చైతన్య పరిచేందుకు ప్రపంచ బాలల దినోత్సవం యు బి ఏ సెల్ దత్తత పాఠశాల జక్కరం లో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నమరాజు రామరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్స్ గ్రామీణ పాఠశాలలకు వచ్చి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు చేపట్టిన కార్యక్రమాలు బాలలలో ఎంతగానో స్ఫూర్తిని నింపయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కే ఎం గణేష్ ,డాక్టర్ జి సూరిబాబులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంజనీరింగ్ కళాశాలలకు సమీప గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాల్లో శాస్త్ర సాంకేతిక ప్రగతికి తమ వంతు సహకారం అందించాలని చేసిన సూచనలతో తమ కళాశాల కాలం మండలంలో ఐదు గ్రామాలను దత్తత తీసుకుందన్నారు.అందులో భాగంగా జక్కరం గ్రామం ఒకటి కాగా గ్రామంలోని పాఠశాల విద్యార్థులతో ప్రపంచ బాలల దినోత్సవం కూడా నిర్వహించటం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. తమ కళాశాల యాజమాన్యం కూడా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జక్కరం పాఠశాల అధ్యాపకులు ఎస్వీ అప్పలనాయుడు పి ఆర్ వి ఎస్ సాయి వర్మ భూపతి రాజు గీత మేడం తదితరులు కార్యక్రమంలో పాలుపంచుకొని విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించారు. ప్రపంచ బాలాల దినోత్సవం ప్రాధాన్యతను చాటిచెప్పే విధంగా చేసిన కార్యక్రమాలు బాలల్లో స్ఫూర్తిని నింపాయని అధ్యాపకులు పేర్కొన్నారు.